# బీరప్ప గుడి నిర్మాణానికి భూమి పూజ



యాదాద్రి భువనగిరి / మోటకొండూర్ : మార్చి వుదయం ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం, తేర్యాల లో బీరప్ప గుడి కురుమ సంఘం అధ్వర్యంలో కుల దైవమైన బీరప్ప, అక్క మహంకాళి, బుగ్గ పోశమ్మ నూతన దేవాలయాల నిర్మాణానికి పెద్ద కుర్మ మంత్రి పెద్దోల్ల యాదయ్య ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మంత్రి సంజీవ, ఉపాధ్యక్షులు రేగు శ్రీహరి, కార్యదర్శి మంత్రి శ్రీను, కోశాధికారి బండ పాండరి, సభ్యులు మంత్రి సిద్దయ్య, మంత్రి నడిపొల్ల యాదయ్య, చిన్నం శ్రీశైలం, మంత్రి గణేశ్, మోటే ఐలయ్య మరియు మరాఠి మల్లయ్య, మంత్రి సత్యనారాయణ, మంత్రి శ్రీశైలం, మంత్రి ఉప్పలయ్య, దయ్యాల జగన్నాథం, మంత్రి కృష్ణమూర్తి, మంత్రి పాండు, మంత్రి సోములు, కంచర్ల శ్రీకాంత్, రేగు పరుషరాములు, మంత్రి నతీష్, శీలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అనాధలైన పిల్లలకు ఆర్థిక సహాయం చేసిన జర్నలిస్ట్ మాల మునిస్వామి

అలంపూర్ మార్చి 6 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం చర్ల గార్లపాడు గ్రామంలో కొద్ది రోజుల క్రితం తల్లిదండ్రులు భారతి గుండె నొప్పితో మరణించగా, భార్య మృతిని ఆర్థిక పరిస్థితులను తట్టుకోలేక భర్త వీరేష్ క్రిమిసంహారక మందును సేవించి భౌతికంగా దూరమైన సంఘటన అందరికీ తెలిసిన విషయమే. ఇద్దరూ తల్లిదండ్రులు చనిపోవడంతో వారి ముగ్గురు పిల్లలు అనాధలుగా మారిపోయారు. వారి కుమారులు నందకిషోర్, గణేష్, కూతురు వైష్ణవి జీవితాలు అంధకారంలోకి వెళ్లిన విషయం తెలుసుకున్న అయిజ పట్టణం కు చెందిన జర్నలిస్టు మాల మునిస్వామి గురువారం చర్ల గార్లపాడు గ్రామానికి చేరుకొని తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల నివాసంకు జర్నలిస్ట్ మాల మునిస్వామి చేరుకొని నందకిషోర్ కు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. భవిష్యత్తులో కూడా ఆ యొక్క కుటుంబానికి అండగా ఉంటామని పిల్లలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా



జర్నలిస్టు ఎం.మునిస్వామి మాట్లాడుతూ అనాధలుగా మిగిలిన నందకిషోర్, గణేష్, వైష్ణవి జీవితాలు, కుటుంబ నేపథ్యం చూస్తుంటే ఎవరికైనా కంటతడి పెట్టిస్తుందని అన్నారు. మేం చేసిన ఈ చిన్ని సహాయం కుటుంబానికి భరోసా కాకపోయిన కొంతైనా వీరికి ఆసరా ఉంటుందనే సంకల్పంతో, వీరికి భరోసా, మనోధైర్యం ఇచ్చిన వాళ్ళమవుతామని అన్నారు. ఇకపై కూడా మానవతవాదులు ఈ కుటుంబానికి అండగా నిలవాలని ఆయన కోరుకున్నారు.

ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ మునిస్వామి వెంట న్యూస్ రిపోర్టర్ బిజ్వారం ఎస్.తిరుమలేష్, నందకిషోర్ కుటుంబ సభ్యులు వున్నారు.

# సాయి మందిరంలో ప్రత్యేక పూజలు చేసిన రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి దంపతులు



కోదాడ రూరల్ మార్చి 6(వుదయం) కోదాడ మండల పరిధిలోని రామాపురం క్రాస్ రోడ్డు సాయి మందిరంలో రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండల పరిధిలోని పెద్దమోదుగుపల్లి గ్రామ వాసులు కనగాల కోటయ్య తులసమ్మ దంపతుల కుమారుడు పుల్లారావు రజిని లు ఏర్పాటు చేసన అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై అనిల్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముంద్రారంగారావు, శరబయ్య, రామారావు, రమేష్, శివరామకృష్ణ, దేవాలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నరసింహారావు, సాయి శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకున్న బిజెపి సంబరాలు చేసుకున్న పార్టీ శ్రేణులు

అలంపూర్ మార్చి 6 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో భారతీయ జనతాపార్టీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని, బీజేపీ కైవసం చేసుకున్న సందర్భంగా పుర వీధుల్లో తిరిగి స్వీట్లు పంచుకుంటూ, సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఎస్.రామచంద్ర రెడ్డి అధ్యక్షులు పాల్గోన్నారు.

ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రేడ్డి మాట్లాడుతూ కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ఎన్నికల్లో విజయం సాధించారు. వారికి, ఈ విజయానికి కష్టపడిన కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మార్పు కోరుతున్న ప్రజలకు బీజేపీ దిక్సూచిలా కన్పించిందని, ఇకపై



ఏ ఎన్నికలు జరిగినా విజయపరంపర బీజేపీ పార్టిదేనని అన్నారు. ఈ సందర్భంగా గద్వాల బీజేపీ ఎమ్మెల్యే గా 2023 పోటీ చేసిన అభ్యర్థి శివారెడ్డి , పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బీజేపీ దేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులిస్తోంది కేంద్ర ప్రభుత్వమేనని, సొమ్ము కేంద్రానిదైతే, సోకు రాష్ట్ర ప్రభుత్వం చేసుకుంటోందని విమర్శించారు. ప్రజలు అన్ని గమనిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధమైనారని తెలిపారు.

రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ యుద్ధం చేసేందుకు సిద్ధమవుతుందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో తెలంగాణలో రికార్డు సృష్టించామని, కాంగ్రెస్ కు కౌంట్ డౌన్ మొదలైంది. కాంగ్రెస్ కు ఓటమిని రంజాన్ కానుకగా ఇచ్చేశాం అని అన్నారు. తెలంగాణలో 70 శాతం బీజేపీదేనని త్వరలో 100కి నూరు శాతం సాధిస్తాని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, రఘు, వినోద్, రాము తదితరులు పాల్గోన్నారు.

# ఇసుక లేక భవన కార్మికుల దీన పరిస్థితి

**ర్యాంప్ ల ద్వారా ఆన్ లైన్ లో ఇసుకను సరఫరా చేయలేని తెలంగాణ ప్రభుత్వం సామాన్యుడి ఇంటి నిర్మాణము కల లాగే మిగిలిన వైనం,**

దమ్మపేట, మార్చి06(వుదయం ప్రతినిధి): ఇసుక కోసం ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం కానుందనే ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటనతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భవన కార్మికులు మరియు ప్రజలు ఎదురు చూశారు. ఇసుక మాఫియా ని అరికట్టి, ఇసుకను ప్రభుత్వం నిర్ణయించిన ర్యాంప్ ల ద్వారా ఇసుకను సరఫరా చేస్తామనే హామీ ఇచ్చినప్పటికీ సరైన విధివిధానాలు లేకపోవడం వలన ఇసుకను ర్యాంప్ ద్వారా సరఫరా నిలిచిపోవడం వలన, త్వరలో ప్రభుత్వం ఇసుక కోసం సరైన విధివిధానాలు రూపొందించాలని







అని సామాన్య ప్రజలు, భవన కార్మికులు దీనంగా ఎదురు చూస్తున్నారు. దీంతో అనేక ప్రాంతాల్లో ఎక్కడికక్కడ నిర్మాణ పనులు నిలిచిపోయాయి.

లినిలిచిన వందలాది నిర్మాణాలులి

ఇసుక లేకపోవడంతో అశ్వారావుపేట నియోజకవర్గ పర్ధి గ్రామాలో వేలాది నిర్మాణాలు నిలిచిపోయాయి. ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. ఫలితంగా అనేక మంది ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు భవన నిర్మాణ కార్మికులకు పనులు లేకుండా పోయాయి. అంతేగాక సామాన్యుడి ఇంటి కల ఆశ గే మిగిలిపోయింది అని ప్రజలు వాపోతున్నారు.

లిఆన్‌లైన్‌లో ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఇసుకలి ఇక నుంచి ముఖ్యమంత్రి ఆదేశాలు ప్రకారం ఇసుక ఆన్‌లైన్ ద్వారా దొరకనుంది. ర్యాంప్ ల నుంచి ఇసుకను కొనుగోలు చేసుకోవచ్చును. ఇసుకకు ప్రభుత్వం ర్యాంప్ నుంచి డెలివరీ చేసే దూరం బట్టి ధర నిర్ణయిస్తారు అని, నిర్ణయించిన ధరకు ప్రభుత్వం ఇసుకను విక్రయిస్తారు. కేవలం సీనరేజీ , ట్రాన్స్‌పోర్టు చార్జీలు మాత్రమే తీసుకొంటారని ప్రచారంతో తక్కువ ధరకు ఇసుక వచ్చే అవకాశం ఉందని, సామన్య ప్రజల ఎదురుచూపులు. అదే జరిగితే కూలీలతో పాటు ఇండ్లు నిర్మించుకునే సామాన్య ప్రజలు ఎంతో సంతోష పడతారని కానీ ఈ ప్రభుత్వం ఎవరు బాధలు పట్టించుకునే పరిస్థితిలో లేదని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు

ఇసుక చౌకగా లభించడం వలన అభివృద్ధి పనులు వేగంగా చేసుకోవచ్చని, సామాన్య ప్రజల ఇళ్ళ నిర్మాణాలు త్వరగా పూర్తి అవుతాయి అని దమ్మపేట మండల భవన నిర్మాణ కార్మికులు తెలియజేశారు అదే విధంగా త్వరగా ఇసుకను విడుదల చేయకపోతే మా పరిస్థితి ఏమిటని పనులు లేక దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నామని పనికి వెళ్లకపోతే పూట గడవని కార్మికులు ఎంతోమంది ఉన్నారని దయచేసి మా బాధను అర్థం చేసుకొని త్వరగా ఇసుకను అందించే విధంగా కృషి చేయాలని రాజకీయ నాయకులు అధికారులు తమపై దృష్టి సారించాలని వారు తెలియజేశారు అదే విధంగా నిర్మాణాలు లేక కార్మికులు పని లేక పస్తులు ఉండాల్సి పరిస్దితి నెలకొంది అన్నారు. అశ్వారావుపేట దమ్మపేట ములకలపల్లి మరియు చంద్రుగొండ మండలాల్లో రాంపులు ద్వారా ఇసుక సరఫరా చేయాలని పోలీసులు సైతం పర్మిషన్ ఉన్న ఇసుకను కూడా అడ్డుకుంటున్నారని వారు తెలియజేశారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు.



పరకాల మార్చి 6 (వుదయం ప్రతినిధి): పరకాల మున్సిపల్ జి.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులు అజయ్ కుమార్-సుస్మిత ను ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పోరండ్ల సంతోష్, ఏకు, రాజు, పున్నం రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి శుభాకాంక్షలు పిఆర్టీయు అధ్యక్షులు.



పరకాల మార్చి 06 (వుదయం ప్రతినిధి): వరంగల్ ఖమ్మం నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీగా ఎన్నకైన పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డిని నడికూడ మండల పిఆర్టీయూ శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్,మెపా సభ్యులు తాళ్ళ రవి ముదిరాజ్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇసుక లేక భవన కార్మికుల దీన పరిస్థితి

**ర్యాంప్ ల ద్వారా ఆన్ లైన్ లో ఇసుకను సరఫరా చేయలేని తెలంగాణ ప్రభుత్వం సామాన్యుడి ఇంటి నిర్మాణము కల లాగే మిగిలిన వైనం,**





మార్చి 6 దమ్మపేట, (వుదయం ప్రతినిధి ):ఇసుక కోసం ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం కానుందనే ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటనతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భవన కార్మికులు మరియు ప్రజలు ఎదురు చూశారు. ఇసుక మాఫియా ని అరికట్టి, ఇసుకను ప్రభుత్వం నిర్ణయించిన ర్యాంప్ ల ద్వారా ఇసుకను సరఫరా చేస్తామనే హామీ ఇచ్చినప్పటికీ సరైన విధివిధానాలు లేకపోవడం వలన ఇసుకను ర్యాంప్ ద్వారా సరఫరా నిలిచిపోవడం వలన, త్వరలో ప్రభుత్వం ఇసుక కోసం సరైన విధివిధానాలు రూపొందించాలని అని సామాన్య ప్రజలు, భవన కార్మికులు దీనంగా ఎదురు చూస్తున్నారు. దీంతో అనేక ప్రాంతాల్లో ఎక్కడికక్కడ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. నిలిచిన వందలాది నిర్మాణాలు ఇసుక లేకపోవడంతో అశ్వారావుపేట నియోజకవర్గ పర్ధి గ్రామాలో వేలాది నిర్మాణాలు నిలిచిపోయాయి. ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. ఫలితంగా అనేక మంది ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు భవన నిర్మాణ కార్మికులకు పనులు లేకుండా పోయాయి. అంతేగాక సామాన్యుడి ఇంటి కల ఆశ గే మిగిలిపోయింది అని ప్రజలు వాపోతున్నారు.

లిఆన్‌లైన్‌లో ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఇసుకలిఇక నుంచి ముఖ్యమంత్రి ఆదేశాలు ప్రకారం ఇసుక ఆన్‌లైన్ ద్వారా దొరకనుంది. ర్యాంప్ ల నుంచి ఇసుకను కొనుగోలు చేసుకోవచ్చును. ఇసుకకు ప్రభుత్వం ర్యాంప్ నుంచి డెలివరీ చేసే దూరం బట్టి ధర నిర్ణయిస్తారు అని, నిర్ణయించిన ధరకు ప్రభుత్వం ఇసుకను విక్రయిస్తారు. కేవలం సీనరేజీ , ట్రాన్స్‌పోర్టు చార్జీలు మాత్రమే తీసుకొంటారని ప్రచారంతో తక్కువ ధరకు ఇసుక వచ్చే అవకాశం ఉందని, సామన్య ప్రజల ఎదురుచూపులు. అదే జరిగితే కూలీలతో పాటు ఇండ్లు నిర్మించుకునే సామాన్య ప్రజలు ఎంతో సంతోష పడతారని కానీ ఈ ప్రభుత్వం ఎవరు బాధలు పట్టించుకునే పరిస్థితిలో లేదని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు ఇసుక చౌకగా లభించడం వలన అభివృద్ధి పనులు వేగంగా చేసుకోవచ్చని, సామాన్య ప్రజల ఇళ్ళ నిర్మాణాలు త్వరగా పూర్తి అవుతాయి అని దమ్మపేట మండల భవన నిర్మాణ కార్మికులు తెలియజేశారు అదే విధంగా త్వరగా ఇసుకను విడుదల చేయకపోతే మా పరిస్థితి ఏమిటని పనులు లేక దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నామని పనికి వెళ్లకపోతే పూట గడవని కార్మికులు ఎంతోమంది ఉన్నారని దయచేసి మా బాధను అర్థం చేసుకొని త్వరగా ఇసుకను అందించే విధంగా కృషి చేయాలని రాజకీయ నాయకులు అధికారులు తమపై దృష్టి సారించాలని వారు తెలియజేశారు అదే విధంగా నిర్మాణాలు లేక కార్మికులు పని లేక పస్తులు ఉండాల్సి పరిస్దితి నెలకొంది అన్నారు. అశ్వారావుపేట దమ్మపేట ములకలపల్లి మరియు చంద్రుగొండ మండలాల్లో రాంపులు ద్వారా ఇసుక సరఫరా చేయాలని పోలీసులు సైతం పర్మిషన్ ఉన్న ఇసుకను కూడా అడ్డుకుంటున్నారని వారు తెలియజేశారు

# మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణ



కోరుట్ల మార్చి 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి సస్పెన్షన్ కు గురవ్వగా కోరుట్ల మండల ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణకు ఇన్చార్జ్ మున్సిపల్ కమిషనర్ గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు ఇందులో భాగంగా రామకృష్ణ గురువారం మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టారు

# 3వ వార్షికోత్సవానికి ముస్తాబవుతున్న ఈ తక్షిల పాఠశాల

జహీరాబాద్, మార్చి 6(ఎ.ఎం.ఎస్): సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణం జుజల్ పూర్ శివారులోని ఈ- తక్షిల పాఠశాలలో 3వ వార్షికోత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ శరత్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ- తక్షిల పాఠశాల కరస్పాండెంట్ శరత్ మాట్లాడుతూ 9 వ తేదీ ఆదివారం నిర్వహిస్తున్నామని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.

# పేటలో ఘనంగా రాఘువేంద్ర స్వామి జయంతి ఉత్సవాలు



నారాయణపేట టౌన్ మార్చి 06(వుదయం ప్రతినిధి) నారాయణపేట శ్రీ రాఘవేంద్ర స్వామి దేవాలయం లో గురువారం 430 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉత్సవాలలో భాగంగా స్వామి వారికి నిర్మల్యం,సుప్రభాతం, పంచామృతాభిషేకం, భజన పల్లకి సేవ, మహారథోత్సవము, సర్వ సేవ తదితర ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. విద్వాన్ ప్రముఖ వేద పండితులు అనిల్ దేశాయి ఆధ్యాత్మిక ప్రవచం చేస్తు రాఘవేంద్ర స్వామి వారిని కొలచిన భక్తుల మనోబిస్టాలు నెరవేరుతాయని అన్నారు. ఈ ప్రాంతంలో కొలువుదీరిన రాఘవేంద్ర స్వామి 110 సంవత్సరాలుగా నిత్య పూజలందుకుంటూ భక్తుల కోరికలను నేరవేరేస్తు ఆధ్యాత్మిక దివ్య క్షేత్రంగా విరాజిల్లుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరసింహచారి, రాఘవేంద్ర సేవా సమితి సభ్యులు హరీష్ ఆచార్య, అనంతరావు, శేషు, శ్రీపాద్, నరసింహ, ప్రకాష్, గురురాజ్, ధరణిధర్, ప్రసాద్, రవీందర్ చారి, సితారాంరావు, భరత్, ప్రభంజన్ రావు, పద్మనాభ రావు, నారాయణ రావు,శ్రీనివాస్, శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాల పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ...

**జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**

**ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలి**

జగిత్యాల మార్చి 06 (వుదయం ప్రతినిధి) కోడిమేల పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్లో సిబ్బంది పనితీరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పరిసరాలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేసిన జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందజేస్తూ సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలి అన్నారు కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా గ్రామాలలో సీసీటీవీ లు ఇలా ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలి అన్నారు సైబర్ క్రైమ్ డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు ప్రమాదాల నివారణకు ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలన్నారు పాత నేరస్తుల కదలికలపై నిగా పెడుతూ విజిబుల్ పోలీసింగ్ పెట్రోలింగ్ ముంబరం చేయాలని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలన్నారు ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో




జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో పాటు సబ్ ఇన్స్పెక్టర్ సందీప్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# ధర్మపురి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

## –ప్రారంభించిన విప్ అడ్లూరి. లక్ష్మణ్

ధర్మపురి మార్చి 06(వుదయం విలేకరి):పట్టణంలో గురువారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ సంఘంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించగా ముఖ్య అతిధిగా విప్ అడ్లూరి.లక్ష్మణ్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ భవిష్యత్తులో జరగబోయే లయన్స్ క్లబ్ కార్యక్రమాలకు అండగా ఉంటానని,ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని తెలిపారు.ఈ శిబిరంలో 137 మందిని పరీక్షించగా 52 మందికి శస్త్ర చికిత్స అవసరమని తేల్చారు. వీరిని కరీంనగర్ లోని రేకుర్తి కంటి ఆసుపత్రికి ఆపరేషన్ నిమిత్తం తరలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇటీవల మరణించిన ధర్మపురి లయన్స్ క్లబ్ ట్రెజరర్ సిరుప. రాజయ్యకు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంఘన బట్ల.దినేష్,వేముల.రాజేష్,చిలుము ల.లక్ష్మణ్,లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రాపర్తి నరసయ్య, కార్యదర్శి స్తంభం కడి రమేష్, జెర్సీ రామకృష్ణ,డిసి జక్కు రవీందర్, పిన్న శ్రీనివాస్, లైన్స్ క్లబ్ సభ్యులు కొండ వినయ్ కుమార్,రంగ హరినాథ్, పప్పుల శ్రీనివాస, మామిడాల రవీందర్, సర్జరావు, వినోద్ రావు,వెంకటేశ్వరరావు, సాయిని శ్రీనివాస్, గుని శెట్టి రవీందర్,గట్ల శ్రీనివాస్, శ్యామ్ తదితర లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# తాండూరులో బీజేపీ విజయోత్సవ సంబరాలు

బెల్లంపల్లి, మార్చి06 (వుదయం ప్రతినిధి) ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ మెదక్ ఆదిలాబాద్ జిల్లాల భారతీయ జనతా పార్టీ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీల విజయం బిజెపి కార్యకర్తలకు అంకితం అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. ఎమ్మెల్సీలుగా భారీ మెజారిటీతో గెలుపొందిన చిన్న మైల్ అంజి రెడ్డి, మల్క కొమరయ్య ఘన విజయం సాధించడం హర్షణీయం అన్నారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులు గెలిచిన సందర్భంగా బీజేపీ తాండూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్ అధ్యక్షతన విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు . బీజేపీ పార్టీ శ్రేణులు టపాకాయలు పేల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ, మాజీ ఎమ్మెల్యే అమరరాజుల శ్రీదేవి, మండల అధ్యక్షులు దుడపాక భరత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో ఉమ్మడి ఆదిలాబాద్ నుండి మొదలుకొని అలంపూర్ వరకు ప్రజలందరూ బీజేపీ వెంట ఉన్నారని ఎమ్మెల్సీ ఎన్నికలలో ధర్మ%శీ% గెల్చిందని అన్నారు. ఆరు గ్యారెంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అబద్ధపు పునాదుల మీద అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికలు చెంపపెట్టు లాంటివని అన్నారు. పట్టభద్రులు మరియు ఉపాధ్యాయులు బీజేపీ కే పట్టం కట్టారని ఈ రాష్ట్రంలో గానీ దేశంలో గానీ బిజెపియే శ్రీరామరక్ష అని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ఈ ఎన్నికలతో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పారని ఇచ్చిన హామీలు ఇకనైనా పూర్తిస్థాయిలో నెరవేర్చులన్నారు ఈ విజయం తమకు మరింత బాధ్యతను పెంచాయని ప్రజలిచ్చిన బాధ్యతను బిజెపి తీసుకుని ప్రజల పక్షాన రానున్న రోజులలో కొట్లాడి ప్రజలకు బిజెపి అండగా ఉంటుందని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కచ్చితంగా బీజేపీ అభ్యర్థులు మాత్రమే గెలుస్తారని ప్రజలు ఈ ఎన్నికల ద్వారా తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు %డ% ఎఫ్ సి ఐ బోర్డు సభ్యులు పులగం తిరుపతి, జిల్లా కౌన్సిల్ సభ్యులు రామ గౌని మహేందర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధీర్ గౌడ్, సీనియర్ నాయకులు కేశవరెడ్డి , జిల్లా కార్యదర్శి గోవర్ధన్, నల్లుల సంగీత, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సంఘర్ష సీతాలు, మండల ప్రధాన కార్యదర్శులు పుట్టా కుమార్, కోమండ్ల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు రావుల మధుకర్, గుజ్జేటి శేఖర్, ఆవుల చందు సీనియర్ నాయకులు రేవెల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు



# అనుమానస్పదంగా వ్యక్తి మృతి

నిజాంసాగర్, మార్చి 06(వుదయం ప్రతినిధి): ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన మాగి రాములు అనే వ్యక్తి అనుమానస్పదంగా మృతిచెందినట్లు నిజాంసాగర్ పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మగ్దూంపూర్ గ్రామానికి చెందిన కాటిగారి గంగారాం ఇంట్లో పెళ్ళి వేడుకలు జరుగుతుండడంతో అక్కడకు వెళ్ళిన మృతుడు రాములుకు అక్కడ భోజనం పెట్టలేదని, ఎందుకు పెట్టలేదని మృతుడు కాటిగారి గంగారాం కుటుంబంతో చిన్నపాటి గొడవ జరిగిందని ఆయన పరిస్థితిని గమనించిన అతని భార్య తులసమ్మ ఆయనను ఎల్లారెడ్డి ఆసుపత్రికి తీసుకువెళ్ళగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మాగి రాములు మరణించినట్లు నిజాంసాగర్ పోలీసులు తెలిపారు.



# సమాచార హక్కు చట్టం ఉల్లంఘన ?




మెదక్, ( 2025 మార్చ్ 06 వుదయం ప్రతినిధి : రామాయంపేట మున్సిపాలిటీ కార్యాలయంలో సమాచార హక్కు చట్టాన్ని అధికారులు ఉల్లంఘించారంటూ ఫిర్యాదుదారుడు ఆరోపించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుడు మాట్లాడుతూ... రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో తై బజార్ కు సంబంధించి తాము ఆర్టిఐ ద్వారా వివరణ కోరగా సంబంధిత అధికారులు తప్పుడు సమాచారం అందించారని వారన్నారు. మున్సిపాల్టీ శాఖ కార్యాలయంలోని వివరాలకు తమకు ఆర్టిఐ ద్వారా అందించిన వివరాలకు తేడాలు ఉన్నాయంటూ మున్సిపల్ కమిషనర్, మేనేజర్, ఏఈ పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస మాట్లాడుతూ... అవును ఫిర్యాదుదారుడు ఆరోపించిన విధంగా పొరపాటున ఆర్టిఏ ద్వారా తప్పుడు సమాచారం ఇవ్వడం జరిగిందని వాటిని సవరణ చేసి మళ్లీ అందజేస్తామని తెలిపారు. చూడాలి మరి ఎవరు తప్పు చేశారన్నది.

# దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జిగా బి, భవాని



మార్చి 6 దమ్మపేట, (వుదయం ప్రతినిధి)తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జిగా బి. భవాని నియమితులయ్యారు. కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కె. సాయిశ్రీ నుండి గురువారం దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జి భవాని బాధ్యతలు స్వీకరించారు.ఆమె 2014లో జూనియర్ సివిల్ జడ్జిగా కల్వకుర్తి కోర్టు, అచ్చంపేట ఇన్చార్జి జడ్జిగా,, రంగారెడ్డి జిల్లా కూకట్పల్లి ల లో పనిచేశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ కు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్కలను బహుకరించారు.

# వివాహ వేడుకల్లో , ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ మార్చి 6 (వు దయం ప్రతినిధి) హైదరాబాదులోని హిమాయత్ సాగర్ ఆనంద కన్వెన్షన్ లో గురువారం వైభవంగా నిర్వహించిన రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గారి కుమారుని వివాహ వేడుకల లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,

, మల్లికార్జున అన్నసత్రం చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్ నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్మచర్ల రమేష్, కోశాధికారి శివ జగదీశ్వర్, అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్ళపల్లి శ్రీధర్, పి ఆర్ ఓ మిర్యాల రాజయ్య, వెల్దండ మండల సంఘ అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, వంగూరు మండల అధ్యక్షులు మేడిశెట్టి సురేష్ లు పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు



# పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

లక్షెట్టిపేట, మార్చి 06 (వుదయం ప్రతినిధి ):ఈ నెల 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్న ఎస్.ఎస్.సి. వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ లతో కలిసి సందర్శించి వంటశాల, భోజనశాల, హాజరు పట్టికలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, శౌచాలయాలు, ప్రహరీగోడ ఇతర మౌళిక సదుపాయాలు కల్పించడంతో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన అందిస్తుందన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచిందని తెలిపారు. విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. రానున్న 10వ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కృషి చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు వచ్చే విధంగా వారి తల్లిదండ్రులతో మాట్లాడాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను సందర్శించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు, గుత్తేదారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు పరిశీలించారు. మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, మున్సిపాలిటీలో ఆస్తి పన్నులను 100 శాతం వసూలు చేసి పురపాలక సంఘ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీల గెలుపు పట్ల భాజపా శ్రేణుల సంబరాలు



వెల్దండ మార్చి 6 (వు దాయం ప్రతినిధి) రాష్ట్రంలో భాజపా మద్దతు ఇద్దరు ఎమ్మెల్సీలు ఘన విజయం సాధించిన సందర్భంగా మండల కేంద్రంలో భాజపా శ్రేణులు బాణ సంచారం కాల్చి సంబరాలు జరుపుకున్నారు భాజపా మండల అధ్యక్షులు కురిమిద్దె యాదగిరి , నియోజకవర్గ కన్వీనర్ ఎనం శేఖర్ రెడ్డి సింగల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి శశిధర్ రెడ్డి, మోహన్ రెడ్డి ,శ్రీనివాస చారి ,శ్రీశైలం ముదిరాజ్ యాదయ్య విష్ణు గౌడ్ విష్ణు సాగర్ దేవేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి శ్రీశైలం ఉడుత రాజు విక్రమ్ నరసింహ గణేష్ కుమార్ సుధా కుమార్ అనిల్ సైదులు పెద్దయ్య కొండల్ వెంకటేష్ ఉమేష్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ కు నవరత్న హెూదా- రూ. 26,600 కోట్లకు పైగా ఆదాయం, రూ. 6,400 కోట్లకు పైగా నికర లాభం

ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ కు నవరత్న హెూదా

– రూ. 26,600 కోట్లకు పైగా ఆదాయం, రూ. 6,400 కోట్లకు పైగా నికర లాభం

హైదరాబాద్, మార్చి 6, 2025: ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్సీ) కు ప్రతిష్టాత్మకమైన నవరత్న హెూదా ను భారత్ ప్రభుత్వం మంజూరు చేసింది. రైల్వే మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్న ఈ సంస్థకు నవరత్న హెూదా రావడం కీలకమైన ఘట్టం. రైల్వే మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు సమకూర్చడంలో ఇది ప్రముఖ పాత్ర పోషిస్తుంది. 1986 డిసెంబర్ 12న వంద శాతం ప్రభుత్వ యాజమాన్య సంస్థగా స్థాపితమైంది. భారతీయ రైల్వేల విస్తరణ, ఆధునీకరణకు నిధులు సమకూర్చే కీలక సంస్థగా ఎదిగింది. 1993లో ఇది కంపెనీల చట్టం ప్రకారం పబ్లిక్ ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్ గా, 1998లో ఆర్బీఐ చట్టం ప్రకారం ఎన్బీఎఫ్సీ గా, 2010లో ఎన్బీఎఫ్సీ–ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ కంపెనీ (ఎన్బీఎఫ్సీ–ఐఎఫ్సీ) గా గుర్తింపు పొందింది. 2018 మార్చిలో మినీ–రత్న క్యాటగిరీ–%×% హెూదా లభించింది. 2021 జనవరిలో కంపెనీ స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ అయ్యింది. అప్పట్లో ఐపీఓ ధర రూ. 26 ఉండగా, ప్రస్తుతం ఇది రూ. 140 వద్ద ట్రేడ్ అవుతుంది. రూ. 26,600 కోట్లకు పైగా ఆదాయంతో రూ. 6,400 కోట్లకు పైగా నికర లాభం ఆర్జించింది. ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ భారతీయ రైల్వేల రోల్లింగ్ స్టాక్ నిధుల సమీకరణలో కీలక పాత్ర పోషిస్తూ.. దాదాపు 80 శాతం నిధులు సమకూర్చింది. అంతర్జాతీయ మార్కెట్లో 30 ఏళ్ల కాలపరిమితి ఉన్న బాండ్ విడుదల చేసిన మొదటి సీపీఎస్ఈ గా నిలిచింది. 2024 డిసెంబర్ 31 నాటికి ఐఆర్ఎఫ్సీ రూ. 2,00,000 కోట్లకు పైగా మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 4.61 లక్షల కోట్ల ఏయూఎం (ఆస్తుల నిర్వహణ), రూ. 52,000 కోట్ల నికర విలువ, రూ. 4.81 లక్షల కోట్లకు పైగా బ్యాలెన్స్ షీట్ పరిమాణం కలిగి ఉంది.

ఈ సందర్భంగా ఐఆర్ఎఫ్సీ సీఎండీ, సీఈవో మనోజ్ కుమార్ దూబే మాట్లాడుతూ నవరత్న హెూదా లభించడం ఆనందంగా ఉందన్నారు. భారతీయ రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి నిబద్ధతను ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఈ గుర్తింపు మాకు మరింత ప్రేరణను అందించిందన్నారు. భారతీయ రైల్వేల కోసం నిధుల సమీకరణే కాకుండా శక్తి ఉత్పత్తి, ప్రసార వ్యవస్థలు, గనులు, ఇంధనం, బొగ్గు, గిడ్డంగులు, టెలికాం, హాస్పిటాలిటీ వంటి రంగాల్లో కార్యకలాపాలను విస్తరిస్తుందన్నారు. రైల్వే మౌలిక వసతుల ప్రాజెక్టులకు అతి తక్కువ ఖర్చుతో కూడిన ఫైనాన్సింగ్ సొల్యూషన్లు అందించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. రైల్వే వ్యవస్థ ఇప్పుడు భారీ మూలధన వ్యయం దశలో ఉందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద జనాభా ఉన్న భారత్‌లో రవాణా, గూడ్స్, ప్రయాణికుల అవసరాలను తీర్చేందుకు రైల్వేలు కీలకమైన పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. 'అమృత్ కాల్' నాటికి 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న భారత్ కు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధిలో మరింత కీలకంగా మారనుందని చెప్పారు.




# ఘనంగా ప్రెస్ ఫోటోగ్రాఫర్ కూతురు వివాహ వేడుకలు .



యాదాద్రి భువనగిరి/రాజాపేట, మార్చి 6 వుదయం ప్రతినిధి: రాజాపేట మండల ప్రెస్ పోటాగ్రాఫర్, ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ల సంఘం అధ్యక్షులు బిరు శ్రీనివాస్ లక్ష్మి కూతురు భావన సునీల్ కుమార్ ల వివాహ వేడుకలు గురువారం రాజాపేట చల్మిడి ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్తులు, వ్యాపారస్తులు ఆప్తులు, తోటి ఫోటో వీడియో గ్రాఫర్ లు అధిక సంఖ్యలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

# మధిరలో నూతన ట్రాన్స్ పారం ఏర్పాటు చేసిన విద్యుత్ అధికారులు



మధిర మార్చి 6 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలోని సుందరయ్యనగర్ ఏరియాలో విద్యుత్ శాఖ ఖమ్మం సర్కిల్ ఎస్ఈ శ్రీనివాసచారి చేతుల మీదుగా నూతన విద్యుత్ ట్రాన్స్ ఫారాన్ని ప్రారంభించటం జరిగింది. రానున్న వేసవిలో అధికలోడు ఉపయోగించే క్రమంలో వినియోగదారులకు లోవోల్టేజ్ సమస్య తలెత్తకుండా, ప్రస్తుతం వినియోగంలో ఉన్న విద్యుత్తు ట్రాన్స్ ఫారంలకు సమాంతరంగా 100 కేవి ట్రాన్స్ఫారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ డీఈ బి. శ్రీనివాసరావు, మధిర సబ్ డివిజన్ ఏడిఈ ఎం. అనురాధ , వైరా సబ్ డివిజన్ ఏడిఈ పి.కిరణ్ కుమార్, మధిర టౌన్, రూరల్, ఎర్రుపాలెం, మామనూరు సెక్షన్ల ఏఈలు ఎస్. అనిల్ కుమార్, ఎస్ మైథిలి, జి. అనూష, జి గణేష్ లతో పాటు విద్యుత్ శాఖ క్షేత్రస్థాయి సిబ్బంది ఫోర్ మెన్ వి. రఘు ఎస్ఎల్ఐ శ్యామ్, లైన్ ఇన్స్పెక్టర్ హుస్సేన్, అసిస్టెంట్ లైన్ మెన్స్ నరేష్, బాబు తదితర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ పి రాంబాబు.

కోదాడ టౌన్ మార్చి 6(వుదయం) కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్ కె.ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్ సెకండియర్ పరీక్షా కేంద్రాన్ని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ తో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు తావు లేకుండా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని విద్యార్థుల సౌకర్యం కోసం త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు.



# డప్పుల ప్రదర్శన ను జయప్రదం చేయండి ..

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తోకల శివ మాదిగ.

వెంకటాపురం మార్చి 06 వుదయం ప్రతినిది)ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్ ఎం బి గెస్ట్ హౌస్ ఆవరణలో గురువారం ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది సందర్భంగా వెంకటాపురం మండల ఇన్చార్జి వావిలాల సాంబశివరావు మాదిగ మాట్లాడుతూ ఈ నెల 7 వ తారీఖున జరగబోయే అనుబంధ సంఘాల పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా అమలు చేయాలని కోరుతూ ములుగు జిల్లా కేంద్రంలో భారీ స్థాయిలో డప్పుల ప్రదర్శన జరుగును దీని దృష్టిలో పెట్టుకొని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకత్వము పనిలో ఉండాలని ప్రతి ఒక్కరూ జన సమీకరణ మరియు డప్పుల సమీకరణతో 11.గంటలకు జిల్లా కేంద్రంకు చేరుకోవాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తోకల శివ మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు యాసం.మహేష్ మాదిగ,ఎం ఎస్ పి మండల సీనియర్ నాయకులు కోగిల మల్లికార్జున్ మాదిగ,వేల్పుల వెంకటేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



# కేసుల ఆన్లైన్ ఫైలింగ్ గురించి శిక్షణ



జయశంకర్ భూపాలపల్లి మార్చి 06(వుదయం ప్రతినిధి) నేటి డిజిటల్ యుగంలో ఆన్లైన్ లో కేసులను ఎలా ఫైల్ చేయాలి అనే అంశాల మీద జిల్లా కోర్టులో గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి.నారాయణ బాబు ముఖ్య అతిధిగా హాజరయ్యి సమావేశాల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజిటల్ లిటరసీ అనేది చాల ముఖ్యం అన్నారు. కేసుల ఈ ఫైలింగ్ విధానం తెలిసినప్పుడు దేశ వ్యాప్తంగా ఎక్కడైన కేసులను వేసుకునే వీలుంటుందని తెలిపారు. విలువైన సమయం, డబ్బులు పొదుపు అవుతాయని ప్రయాణ భారం తగ్గుతుందని జడ్జి అన్నారు రిసోర్స్ పెర్సన్లు అఖిల్ రెడ్డి, రవీందర్ రెడ్డి పి. పి. టి. ప్రెసెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావని, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్, స్పెషల్ పి. పి. ఎన్. విష్ణువర్ధన్ రావు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ అక్షయ, న్యాయవాదులు ఆనంద రావు, కనపర్తి కవిత, రవీందర్, రజినీకాంత్, ఎన్.ప్రశాంత్, ములుగు కోర్టు న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

# బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఎస్. పి.

## సైబర్ నేరాల పట్ల నిత్యం ప్రజలను అప్రమత్తం చేయాలి: ఎస్ పి. రోహిత్ రాజ్.



బూర్గంపహాడ్ మార్చి 06 (వుదయం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రం పోలీస్ స్టేషన్ ను గురువారం ఎస్పీ రోహిత్ రాజ్ సందర్శించిన ఆయన సైబర్ నేరాల పట్ల ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలని అక్కడ ఉన్న పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే విచారణ చేపట్టి భాదితులకు న్యాయం చేకూరేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేనస్తా విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.



ముగింపు సప్త కార్యక్రమంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అరుణతారా మద్నూర్ లో శివనమా సప్త ముగింపు కార్యక్రమం లో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అరుణ తార గారు పాల్గొన్ని అన్న ప్రసాదం స్వీకరించరు ఇటి కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు తుకరం పార్టీ కార్యకర్తలు కుటుంబ సభ్యులు భజన మండలి సభ్యులు తదితరులు భక్తులు పాల్గొన్నారు

# భక్తి మార్గంలో నడవాలి





అనంతశ్రీ విభూషిత జగద్గురు రామానందాచార్య శ్రీ స్వామి నరేంద్ర చార్య మహారాజ్ గారు గురువారం నాడు తెలంగాణ ఉపపీఠానికి విచ్చేసిన సందర్భంగా ఉపపీఠం సేవాసమితి వారు స్వామీజీ గారి “సమస్య మరియు మార్గదర్శన కార్యక్రమం” ఏర్పాటు చేసినారు ఈ సందర్భంగా భక్తుల ఉద్దేశించి స్వామిజి గారు మార్గదర్శనం చేస్తూ “మీరు నాకు భక్తి నివ్వండి -నేను మీకు స్థైర్యాన్ని ఇవ్వగలనని అన్నారు. మరియు మీరు భక్తి మార్గంలో నడుస్తే మీకు నేను శాశ్వతము సుఖం, ఆశాశ్వత సుఖం రెండు ఇవ్వగలను అని అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో దేశంలో ఎన్నో రకాల సామాజిక కార్యక్రమాలు జరుగుచున్నవి. గత జనవరి నెల 4వ తేదీ నుండి 19వ తేదీ వరకు భారత దేశంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి 1,36.270 బాటిల్స్ పేద రోగుల కొరకు ప్రభుత్వ దవాఖానాలో ఇవ్వడం జరిగిందని అన్నారు. అలాగే సామాజిక కార్యంలో భాగంగా సంస్థ ఆధ్వర్యంలో “మరనోత్తర దేహదానం” సేవా భాగంలో ఇప్పటివరకు 85 మంది మరణించిన తర్వాత వారి భౌతిక శరీరాన్ని మెడికల్ కాలేజ్ వారికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ ఆధ్వర్యంలో ఇంకా ఎన్నో ఇతర సామాజిక కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించారు . రెండవ రోజు శుక్రవారం నాడు కూడా సమస్య మరియు మార్గదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయటం జరుగుతుందని సేవా సమితి వారు తెలిపారు

# బ్లూ కోల్ట్ విధుల్లో పోలీసు అక్కలు

**అన్ని పనుల్లో ‘ఆమే’ భాగస్వామ్యం**







ముధోల్:06ఫిబ్రవరి (వుదయం ప్రతినిధి) గురువారం మండల కేంద్రమైన ముధోల్ పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహి ళా దినోత్సవ సందర్భంగా జిల్లా పోలీ సు శాఖ పోలీసు అక్క పేరుతో వినూత్న కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. ఎస్పీ సూచనలు మేరకు పోలీస్ స్టేషన్ లో ఉన్న పీడబ్ల్యూసి మహిళ పోలీసు లు పెట్రో కార్, బ్లూ కోర్ట్ విధులను నిర్వహించారు. పాయింట్ బుక్ చెకింగ్, డయల్100, ఎంవో అఫెండర్స్, వెహికిల్ చెకింగ్, వంటి వాటిని అటెండ్ చేస్తూ ప్రజల్లో, సమాజంలో ధైర్యం నింపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఎస్పి పిలుపునిచ్చారు. మహిళలు, బాలికలు భద్రత నా బాధ్యత అనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిం చడం జరిగిందన్నారు. దీంతో పీడ బ్ల్యూసి మహిళ పోలీసులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఐ మల్లేష్, ఎస్సై సంజీవ్ తో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఉద్యమకారులకు ముఖ్యమంత్రి ప్రకటించిన హామీలను వెంటనే అమలు చేయాలి.

**పోస్ట్ కార్డు ఉద్యమం ప్రారంభం.**
**ఉద్యమకారుల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కోకన్వీనర్.**



ఖానాపురం మార్చి 6 వుదయం ప్రతినిధి.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నందగిరి రజినీకాంత్, ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ కందికట్ల జయ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు వీరమల్ల రాములుతో కలిసి పోస్టు కార్డు ఉద్యమాన్ని మండల కేంద్రంలో ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ఎంపీల సంఘం అధ్యక్షుడు జలగం రమేష్, ఉద్యమకారులు నాయకులు వల్లేపు శ్రీను, వంగ గణేష్, వినోద్ కుమార్, అజయ్, విమల, ఆరోగ్యమ్మ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎఐటియుసి జిల్లా మహాసభ విజయవంతం చేయాలి.

**జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య.**



శంకరపట్నం మార్చి 6 వుదయం ప్రతినిధికరీంనగర్ జిల్లాలో జరిగే ఏఐటీయూసీ మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య కరపత్రాన్ని విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలోనే నిర్మాణరంగం చాలా కీలకమైందని ఈ రంగంలో దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా కార్మికులు పనిచేస్తున్నారని నిర్మాణ రంగంలో సమగ్రమైన సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలని ఏఐటీయూసీ నిర్వహించిన పోరాట ఫలితంగా 1996లో అప్పటి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టాన్ని తీసుకువచ్చిందని ఈ చట్టంలో రాష్ట్రాలు నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసి నిర్మాణ పనుల నుండి ఒక శాతం సెస్ సెస్సు వసూలు చేసి కార్మిక సంక్షేమానికి ఉపయోగించాలని ఆయన అన్నారు భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై రానున్న రోజుల్లో పోరాటాలు చేయాలని ఈనెల బద్దం ఎల్లారెడ్డి భవన్లో 16న జరిగే సమావేశానికి కార్మికులందరూ విచ్చేసి సమావేశాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కన్నం సదానందం పిట్టల శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు

# రంజాన్ నెల ప్రారంభమవుతున్న సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు..



ఎల్కతుర్తి మార్చి 5(వుదయం ప్రతి నిది) మహనీయుడైన మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో..నెల రోజులపాటు నియమ నిష్ఠలతో ముస్లింలు కఠిన ఉపవాస వ్రతం ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవుతారని మరియు క్రమశిక్షణ,దాతృత్వం,ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశం అని అన్నారు. ముస్లింలు అతిపవిత్రంగా భావించే ఈ నెలలో వారు అనేక దైవకార్యాలు చేస్తారని,ప్రతిరోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని, ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాన్ను ఆకాశం నుంచి పంపించారని ముస్లింల నమ్మకం అని....మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని, రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదర, సోదరిమణులందరికీ రంజాన్ మాస ప్రారంభ శుభాకాంక్షలు

టీపీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి హుస్నాబాద్ నియోజకవర్గం

# కరీంనగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం....

**ఆటో.. బైక్ ను ...ఢీ కొట్టి గాల్లోకి ఎగిరి టాటా ఏసీ ని ఢీ కొట్టి బోల్తా పడ్డ కారు...**
**ప్రాణాలతో భయపడ్డ 12 మంది...**





చేస్తున్న వ్యక్తి మాత్రమే గాయాలతో బయటపడ్డాడు.

శంకరపట్నంమార్చి 06వుదయం ప్రతినిధి కరీంనగర్జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం... శంకరపట్నం మండలం తాడికల్ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం..

ప్రాణాలతో బయటపడ్డ 12 మంది..... శంకరపట్నం నుంచి కరీంనగర్ వెళ్తున్న బజాజ్ ఆటో, బైక్, టాటా ఏసీ, వాహనాలను కరీంనగర్లో వివాహానికి వెళ్లి తిరిగి కారు వేగంగా వస్తు అదుపుతప్పి తాడికల్ శివారులో బజాజ్ ఆటో, బైకును ఢీకొని గాల్లోకి లేచి ముందు వస్తున్న టాటా ఏసీ ఢీకొని బోల్తా పడ్డ ఘటన గురువారం చోటు చేసుకుంది. టాటా ఏసీ ని హఠాత్తుగా ఢీకొట్టడంతో కారు బెలూన్స్ ఓపెన్ అవడంతో ఈ ఘటనలో కారులో ఉన్న ఐదుగురు, వ్యక్తులు,చిన్న పిల్లవాడు ఊపిరి పీల్చుకున్నారు.డ్రైవింగ్ ప్రమాద సమయంలో కారు వేగంగా వెళ్తున్నట్లు డ్రైవర్ నిద్ర రావడం వల్ల కారు.... అదుపుతప్పి .... ఆటో, బైక్ ,టాటా ఏసీ, పైకి దూసుకెళ్లినట్లు. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ మార రమేష్ కు తలపై గాయాలు.. బైక్పై వెళ్తున్న దోల్ల సతీష్ వ్యక్తికి కుడికాలు విరిగి కుడి చేతికి గాయాలు..టాటా ఏసీ లో ప్రయాణిస్తున్న ముగ్గురు ప్రయాణికులు క్షేమం.డ్రైవర్ పేరుక రాయమల్లుకు స్వల్ప గాయాలు అయినట్లు,అక్కడ ఉన్న స్థానికులు చెబుతున్నారు. వారు వెంటనే ఫోన్ ద్వారా పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాద వివరాలు తెలుసుకొని 108 వాహనంలో గాయాల పాలైన క్షేత్రగతులను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు. పై వివరాలు తెలియాల్సి ఉంది.

# యుఏఈలో ఇద్దరు భారతీయులకు మరణశిక్ష అమలు

న్యూఢిల్లీ మార్చి 6 : యూఏఈలో హత్యలకు పాల్పడ్డారంటూ ఇద్దరు భారతీయులకు ఉరిశిక్షను అమలు చేశారు. ఈ విషయాన్ని మన విదేశాంగ శాఖ గురువారం వెల్లడించింది. ఈ సమాచారాన్ని వారి కుటుంబ సభ్యులకు కూడా తెలియజేసింది. మరణశిక్షకు గురైన వారు కేరళకు చెందిన మహమ్మద్ రినాష్ అరింగిలొట్టు, మురళీధరన్ పెరుమ్తట్టు వలప్పిల్గా గుర్తించారు. ఓ యూఏఈ వాసి హత్య కేసులో మహమ్మద్రినాష్ దోషిగా తేలగా, ఓ భారతీయుడిని హత్య చేసిన కేసులో మురళీధరన్కు శిక్ష పడింది. వీరిద్దరికి అవసరమైన దౌత్య, న్యాయ సాయం అందజేసినట్టు విదేశాంగశాఖ వెల్లడించింది. యూఏఈ జైలులో భారతీయ మహిళ షెహజాది ఖాన్కు ఉరిశిక్ష అమలు చేసిన విషయం రెండురోజుల క్రితమే వెల్లడైన సంగతి తెలిసిందే.

# బొందుగుల ఎం.ఎల్. హెచ్. పి. కి నోటీసులు జారీ చేసిన కలెక్టర్.

**గర్భిణీ స్త్రీ పట్ల దురుసుగా ప్రవర్తించిన జిల్లా వైద్యశాల సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్న హనుమంతరావు.**





యాదాద్రి భువనగిరి/రాజాపేట, మార్చి 6, వుదయం ప్రతినిధి: రాజపేట నుండి జిల్లా ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ స్త్రీ పట్ల దురుసుగా ప్రవర్తించిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న బొందుగుల ఎం ఎల్ హెచ్ పి కి నోటీసులను జిల్లా కలెక్టర్ గురువారం జారీ చేశారు.

వివిధ రోగాలతో ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు డాక్టర్లు, సిబ్బంది మెరుగైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.

రాజాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ లు మరియు సిబ్బంది విధులకు సమయానికి రావాలని ఆదేశించారు. అక్కడ ఉన్న పేషెంట్లను పలకరిస్తూ వసతులు ఎలా ఉన్నాయని పేషెంట్లు అడిగి తెలుసుకున్నారు. వైద్యం సమయానికి అందిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు.

హాస్పిటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హాస్పిటల్ లో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపీడీఓ ను ఆదేశించారు.ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న అన్ని సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని డబ్బులు వృదా చేసుకోకుండా వినియోగించుకోవాలన్నారు. కమలమ్మ అనే మహిళ రాజాపేట ఆసుపత్రి నుండి జిల్లా ఆసుపత్రి కి పంపిస్తే అక్కడ సిబ్బంది, వచ్చిన పేషెంట్ పై దురుసుగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. అనంతరం రాజాపేట మండలం బొందుగుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించారు. ఈ సందర్భంగా పది పరీక్షలకు మరో 15 రోజుల సమయం మాత్రమే ఉందని, ప్రాధాన్యత కలిగిన అంశాలపై పట్టు సాధించే దిశగా నిరంతర సాధన చేయాలన్నారు. ఏదేని సబ్జెక్టులో వెనుకంజలో ఉన్న విద్యార్థులు ఈ 15 రోజుల్లో మరింత కష్టపడితే తప్పకుండా ఉత్తీర్ణులవుతారని ప్రీఫైనల్ పరీక్షలు ఎలా వ్రాస్తున్నారని ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు , విద్యార్థులు రాస్తున్న పరీక్షలను స్వయంగా పరిశీలించి విద్యార్థులు వ్రాసిన తప్పులను సరిదిద్ది అర్థమయ్యేలా చెప్పడం జరిగిందని, విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి ఇష్టంతో చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించవచ్చని అన్నారు. పదవ తరగతి అనేది చదువులో మొదటి మెట్టు అన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుని లతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడుతూ విద్యార్థులకు మంచి వాతావరణంలో నాణ్యమైన విద్య అందించడానికి కృషి చేయాలని, వెనుకబడిన విద్యార్థులకు స్పెషల్ తరగతులు నిర్వహించి , గణితం , ఫిజిక్స్ సబ్జెక్టుల పై ఎక్కువ శ్రద్ధ పెట్టేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల జ్ఞాపకశక్తిని పెంచే విధంగా చూడాలన్నారు. పరీక్షలు దగ్గరకు వస్తున్నందున విద్యార్థులు పరీక్షలకు ముందు ఒకటికి రెండు సార్లు చదివి వ్రాస్తూ ప్రాక్టీస్ చేయాలని, మంచి మార్కులు సాధించి తలిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం బొందుగుల మండలం లోని పల్లె దావఖానను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు.

ఈ సందర్భంగా హాజరు, ఓ.పి రిజిస్టర్ లను పరిశీలించి , విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న మానస ఎం.ఎల్. హెచ్. పి. పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటీసు జారీ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎవరిని సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాబోయే రోజుల్లో తెలంగాణ బిజెపి దే

**జిల్లా నాయకులు మాడ వెంకట్ రెడ్డి**



శంకరపట్నంమార్చి 6 వుదయం ప్రతినిధిరాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి పార్టీ అధికారంలోకి రాబోతుందని. జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి చెప్పారు. గురువారం నాడు ఎమ్మెల్సీ పట్టభద్రుల టీచర్ ఎమ్మెల్సీ నుంచి విజయం పొందిన చిన్న మైల్ అంజిరెడ్డి, మార్క్ కొమురయ్యల గెల్పొందడంతో శంకరపట్నంలో విజయోత్సవాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నాడని దేశ ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని దానికి నిదర్శనమే ఈ ఎమ్మెల్సీ ఎన్నికలని బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారని దేశాన్ని సుస్థిరంగా నడిపిస్తున్న నాయకుడు నరేంద్ర మోడీ నని రాబోవు తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి నీతివంతమైన పాలన అందిస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి పార్టీ అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు ఏనుగుల అనీలు పార్టీ ప్రధాన కార్యదర్శి దసరపు నరేందర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కనకం సాగర్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు బిజిలి సారయ్య రాస మల్ల శ్రీనివాస్ మండల ఉపాధ్యక్షుడు అర్జున్ రెడ్డి బోడ తిరుపతి రెడ్డి చుక్కల శ్రీకాంత్ వెంగళ ప్రవీణ్ పడాల వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు

భువనగిరి, మార్చి06(వుదయం ప్రతినిధి): యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఆలయ అధికారులు ఘనంగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం 6వ రోజు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారు గోవర్ధన గిరి దారి అలంకార సేవలో బాహ్య మాడా వీధుల్లో ఊరేగింపుగా తిరుగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

# కరపత్రాన్ని విడుదల చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ, మార్చి06(వుదయం ప్రతినిధి): నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండల ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 10న నిర్వహించబోయే దేవరకొండ డివిజన్ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కరపత్రాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ ఆవిష్కరించారు